క్లుప్తంగా

రిలే దీక్షల విరమణ



బోధన్: బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని పట్టణంలో న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలను గురువారం విరమించారు. ఆర్డీవో రాజేశ్వర్, ఏఎంసీ చైర్మన్ వీఆర్‌దేశాయ్, న్యాయవాదులతో మాట్లాడి నిమ్మరసం అందించి దీక్షలను విరమింపచేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని న్యాయవాదులు ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. ఆర్డీవో సానుకూలంగా స్పందించినందున దీక్షలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు న్యాయవాది గంగారెడ్డి వెల్లడించారు. భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. న్యాయవాదులు సీహెచ్‌వీ హన్మంత్‌రావు, అర్జున్‌రాండర్‌లు పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



రుద్రూర్: కోటగిరి మండలం ఎత్తొండ గ్రామంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని గురువారం బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పోచారం సురేందర్‌రెడ్డి ప్రారంభించారు. జెడ్పీటీసీ శంకర్ పటేల్, విండో చైర్మన్ అశోక్ పటేల్, రైతు బంధు కన్వీనర్ కిశోర్ బాబు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రావ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎజాజ్‌ఖాన్, మాజీ సర్పంచ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల పనులు ప్రారంభం



రుద్రూర్: చందూర్ మండల కేంద్రంలో పేదల కోసం కేటాయించిన ఇళ్ల స్థలాల్లో పనులు ప్రారంభమైయ్యాయి. ముండ్ల పొదలతో నిండిపోయిన గొల్లపేట, మర్రిబోడ ప్రాంతాలను గురువారం రెవెన్యూ, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చదును చేశారు. ఈ ప్రాంతంలో గత 15ఏళ్ల క్రితం నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేశారు. పట్టాలు పంపిణీ చేశారు. స్థలాన్ని సర్వే చేసి కేటాయించాలని నాటి నుంచి లబ్ధిదారులు కోరుతున్నారు. అధికారులు స్థలాన్ని చదును చేయించడంతో పాటు రోడ్డు మార్కింగ్ చేశారు. దీంతో పేదలు హర్షం వ్యక్తం చేస్తూ అధికారులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి



రెంజల్(బోధన్): మహిళా సంఘాల ఆర్థిక లావాదేవిలతో పాటు ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకవెళుతున్న వీవోఏల సమస్యలను పరిష్కరించాలని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మర్ల రమేశ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం వీవోఏల సమ్మెకు మండలంలోని సర్పంచ్‌లు మద్దతు ప్రకటించారు. సర్పంచ్‌లు గణేశ్‌నాయక్, పాముల సాయిలు, బైండ్ల రాజు, బీఆర్‌ఎస్ నాయకులు నర్సయ్య, రాఘవేందర్, కిష్టయ్య, లింగం, వసంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద వీవోఏలు చేపడుతున్న సమ్మె గురువారం 25వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ న్యాయపరమైన డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు.

ఖాళీ బిందెలతో నిరసన

ఎడపల్లి(బోధన్): మండలంలోని ఏఆర్‌పీ గ్రామంలో గురువారం 10వ వార్డు కాలనీవాసులు తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. గత వారం రోజుల నుంచి తాగునీటి కొరత తీవ్రంగా ఉందని గ్రామపంచాయతీ వారికి పలుమార్లు విన్నవించినప్పటికీ వారు పట్టించుకోవడంలేదని వారు పేర్కొన్నారు. అనంతరం సమస్యను కాలనీవాసులు ఎంపీడీవోకు విన్నవించారు.

ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

ధర్పల్లి: ధర్పల్లి ఎంపీడీవోగా లక్ష్మణ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న నటరాజ్ బదిలీపై జక్రాన్‌పల్లి వెళ్లారు. ఆయన స్థానంలో లక్ష్మణ్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

నిర్మించారు.. ప్రారంభం మరిచారు!

- బోధన్‌లో నిరుపయోగంగా మినీ స్టేడియం
- 2017లోనే పూర్తయిన పనులు
- పట్టించుకోని అధికారులు



బోధన్ పట్టణంలో నిర్మించిన మినీ స్టేడియం

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ పట్టణంతో పాటు డివిజన్ ప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాల్లో గల క్రీడాకారులను ప్రోత్సహించడానికి బోధన్‌లో ఐదేళ్ల క్రితం మినీ స్టేడియం నిర్మించారు. కానీ ఇప్పటికీ స్టేడియంను ప్రారంభించకపోవడంతో నిరుపయోగంగా మారింది. సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోకపోవడంతో స్టేడియం భవనంలో ఏర్పాటు చేసిన దర్వాజాలు, కిటికీలు చోరీకి గురికాగా, కిటికీలకు అమర్చిన అద్దాలను ధ్వంసం చేశారు.

రూ.2.10 కోట్లతో నిర్మాణం..

ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించడానికి అప్పటి ప్రభుత్వం రూ. 2.10 కోట్లు మంజూరు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత 2017లో శక్కర్ నగర్ కాలనీలో గల ఎన్‌ఎస్‌ఏఎఫ్ స్థలంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ. 2.10 కోటల్ వెచ్చించి మినీ స్టేడియం నిర్మించారు. కానీ మినీ స్టేడియం పూర్తయి ఐదేళ్లు గడిచినా.. ఇటు క్రీడాశాఖ అధికారులు, అటు పంచాయతీరాజ్‌శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. మినీ స్టేడియం ప్రారంభం విషయంలో నిర్మించిన పంచాయతీ రాజ్ అధికారులను వివరణ కోరగా తమకు భవనం అప్పగించాలని ఎవరు కోరలేదని, జిల్లా క్రీడాశాఖ అధికారులను కోరగా తమకు ఎవరు అప్పగించలేదని సమాధానం చెబుతున్నారు. దీంతో ఇరు శాఖల సమన్వయ లోపంతో ప్రజా ధనం నీళ్ల పాలు కాగా, మినీ స్టేడియం నిరుపయోగంగా మారుతుంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధితశాఖల అధికారులు స్పందించి మినీ స్టేడి యాన్ని ప్రారంభించి ఉపయోగంలోకి తీసుకు వచ్చి గ్రామీణ, పట్టణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలని ప్రజలు కోరుతున్నారు.

ముంపు గ్రామాల పంటల వివరాలు సేకరించండి



అధికారులతో మాట్లాడుతున్న తహసీల్దార్

డొంకేశ్వర్(ఆర్మూర్): డొంకేశ్వర్ మండల పరిధిలోని ముంపు గ్రామాల్లో రైతులు సాగు చేసిన వరి పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే విషయాన్ని పరిశీలించాలని తహసీల్దార్ రవీందర్ వ్యవసాయాధికారులకు సూచించారు. మండలకేంద్రంలో గురువారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ... ఆయా గ్రామాల పరిధిలో సర్వే నంబర్ల వారీగా ఎన్ని ఎకరాల్లో పంట సాగవుతుందో ఏఈవోలు వివరాలను సేకరించాలన్నారు. వీలైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేసి ఆన్‌లైన్‌లో క్రాప్ బుకింగ్ చేస్తే ధాన్యం కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా మండలంలో కొనసాగుతున్న కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, లారీల కొరత రాకుండా చూడాలన్నారు. ముంపు గ్రామాల్లో సుమారు 1500 ఎకరాల్లో వరిపంట ఉండగా, 3,500 మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం దిగుబడి వచ్చే అవకాశమున్నట్లు అంచనా వేశారు. ఏవో జ్యోత్స్న భవానీ, సొసైటీ చైర్మన్ భరత్ రాజ్, ఏఈవోలు మౌనిక, నరేశ్ ఉన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన



సిద్ధాపూర్‌లో పనులు పరిశీలిస్తున్న అధికారులు..



వర్ని మండలంలో..

వర్ని: మండలంలోని అపంది ఫారం, వకీల్ ఫారం గ్రామాల్లో పారిశుధ్య పనులను, నర్సరీని ఎంపీడీవో బషీరుద్దీన్ గురువారం పరిశీలించారు. గ్రామాల్లో ఎక్కడ చెత్తాచెదారం లేకుండా పనులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. వర్షాకాలంలో సమస్యలు ఎదురుకాకుండా ముందు జాగ్రత్తగా పనులను చేయిస్తున్నట్లు ఎంపీడీవో వెల్లడించారు.

రుద్రూర్: కోటగిరి, రుద్రూర్, మోస్రా, చందూర్, పోతంగల్ మండలాల్లో పారిశుధ్య వారోత్సవాలు కొనసాగుతున్నాయి. అపరిశుభ్రంగా మారిన వీధులను పారిశుధ్య కార్మికులు శుభ్రం చేశారు. పనులను ప్రత్యేకాధికారులు పర్యవేక్షించారు.

కొనుగోలు కేంద్రాల్లో సమస్యలను పరిష్కరించండి



మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

ఆర్మూర్: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ధాన్యం కాంట వేసే సమయంలో తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలోని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖరీఫ్ దగ్గర పడుతున్న సమయంలో ధాన్యం కొనుగోళ్ల ఆలస్యం అవుతుండటంతో రైతులు పంటపొలాలను విడిచి రోడ్లపైనే పడిగాపులు గాచే దుస్థితి ఉందన్నారు. సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. నాయకులు దేవరాం, రాజన్న, నిఖిల్, అరవింద్, రేందర్ పాల్గొన్నారు.

రుణాలపై రైతులకు అవగాహన



కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్‌లో గురువారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో బ్యాంకు రుణాలపై రైతులకు అవగాహన కల్పించారు. మేనేజర్ నవీన్ మాట్లాడుతూ.. రుణాలను సకాలంలో రెన్యూవల్ చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ అశోక్, బైకాని మహేష్, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి



జీలుగ విత్తనాలను పంపిణీ చేస్తున్న డీసీసీబీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి

వర్ని: రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోందని జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షుడు పోచారం భాస్కర్‌రెడ్డి వెల్లడించారు. పాత వర్ని సహకార సంఘంలో గురువారం రైతులకు ఆయన సబ్సిడీపై జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతన్న ఆర్థికంగా ముందుండాలన్న ఉద్దేశంతో పెట్టుబడి సహాయం, రైతుబంధు, ధాన్యం కొనుగోలు, సబ్సిడీపై విత్తనాలను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని వెల్లడించారు. నాయకులు నామాల సాయిబాబా, వెలగపూడి గోపాల్, బాలరాజు, శ్రీహరి, దేవదురాజు, నారాయణ, నాగభూషణం పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



మాక్లూర్: మాక్లూర్ జెడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయుడు పడకంటి శ్రీనివాస్ గురువారం జిల్లా సెక్టోరియల్ అధికారిగా డీఈవో దుర్గాప్రసాద్ చేతులమీదుగా బాధ్యతలు తీసుకున్నారు. దీంతో మండలంలోని ఉపాధ్యాయులు శ్రీనివాస్‌ను కలిసి శుభాకంక్షలు తెలిపారు.

ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వాలు



ఉపాధికూలీలతో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి

బాల్కొండ: కేంద్రలో అధికారంలో బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయని డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి విమర్శించారు. బాల్కొండ మండలం ఇత్వార్‌పేట్ గ్రామంలో గురువారం హాత్ సే హాత్ జోడో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. కేంద్రంలో, రాష్ట్రంలో ప్రస్తుతం నీతి మాలిన ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయన్నారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధికారంలోకి రాగానే భూమిలేని ఉపాధి కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు అందిస్తామన్నారు. రూ.500లకే వంటగ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. రైతులకు రూ.2లక్షల పంట రుణమాఫీ చేపడుతామన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్, శ్రీనివాస్, మహేశ్, నరేశ్, సంతోష్, సందీప్, దాసు పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించే వరకు పనులు చేయం!

రెంజల్ మండల సర్పంచులు



మాట్లాడుతున్న రెంజల్ మండలంలోని సర్పంచులు

రెంజల్(బోధన్): ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు ఎలాంటి పనులు చేయమని మండలంలోని సర్పంచ్‌లు స్పష్టం చేశారు. మండలకేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో గురువారం రెంజల్ సర్పంచ్ మర్ల రమేశ్‌కుమార్ అధ్వర్యంలో మండలంలోని సర్పంచులు సమావేశం నిర్వహించి, సమస్యలపై చర్చించారు. అనంతరం ఎంపీడీవో శంకర్‌ను కలిసి పారిశుధ్య వారోత్సవాలను కార్యదర్శులతో చేయించుకోవాలని సూచించారు. తమకు బిల్లులు రాక అప్పుల్లో ఉన్నామని, రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు సైతం దూరంగా ఉంటామన్నారు. అవసరమైతే మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని వివరించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించే జిల్లా సర్పంచ్‌ల సంఘం నిర్ణయం మేరకు కార్యాచరణ ఉంటుందన్నారు. సర్పంచ్‌లు జాదవ్ గణేశ్, పాముల సాయిలు, రాజు, బీఆర్‌ఎస్ నాయకులు కిష్టయ్య, నర్సయ్య, లింగం, రాఘవేందర్, విజయ్, వసంత్, బాబునాయక్‌లు పాల్గొన్నారు.

పాగొట్టుకున్న ఫోన్ రికవరీ

బాల్కొండ: మండల కేంద్రంలో ఖాజామొయినొద్దీన్ అనే వ్యక్తి మార్చిలో తన ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. దీంతో పోలీసులు, ఎస్సై గోపీ ఆధ్వర్యంలో సీఈఐఆర్ పద్ధతి ద్వారా ఫోన్‌ను రికవరీ చేసి గురువారం బాధితుడికి అప్పగించారు.

తెయూ ఈసీ తీర్మానాలను అమలు చేయాలి



ఖలీల్‌వాడి/నిజామాబాద్‌అర్బన్: తెయూ పాలక మండలి(ఈసీ) తీసుకున్న తీర్మానాలను అమలు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్ చేశారు. నగరంలోని కోటగల్లిలోగల నీలం రాంచంద్రయ్య భవన్‌లో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏప్రిల్ 19, 26 మే 5, 12న తెలంగాణ విశ్వవిద్యాలయం పాలకమండలి సమావేశాలు జరిగాయన్నారు. ఈ సమావేశాల్లో వారు పలు తీర్మానాలు చేశారని, కానీ ఇప్పటివరకు ఒక్క తీర్మానం కూడా అమలు చేయలేదన్నారు. 19న జరిగిన సమావేశ నిర్ణయాలపై హైకోర్టు స్టే విధిస్తే మిగతా సమావేశాల నిర్ణయాలను ప్రభుత్వం ఎందుకు అమలు చేయించడం లేదని ప్రశ్నించారు. యూనివర్సిటీలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించడంలో పాలకమండలి, ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తెయూలో అవినీతిపై విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు మనోజ్, నిఖిల్, స్నేహిత, దుర్గ ప్రసాద్, ప్రవీణ్, స్నేహిత్ పాల్గొన్నారు.

సమాచారం..

అందుబాటులో జీలుగ విత్తనాలు

రుద్రూర్: కోటగిరి ఉమ్మడి మండలంలోని వివిధ వ్యవసాయ సహకార సంఘాల్లో సబ్సిడీ జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏవో శ్రీనివాస్ రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. 30కిలోల బ్యాగు ధర రూ.842.70 ఉందని పేర్కొన్నారు. అవసరమగు రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తీసుకెళ్లి సంప్రదించాలని సూచించారు.

రెంజల్(బోధన్): మండలంలోని దూపల్లి, రెంజల్ సొసైటీల్లో జీలుగ(పచ్చిరొట్ట) విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏవో లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపారు. మండలానికి 100 క్వింటాళ్ల జీలుగ విత్తనాలను జిల్లా వ్యవసాయ శాఖ సరఫరా చేసిందని వివరించారు. 30 కిలోల బస్తాను 65శాతం రాయితీపై రూ. 842కు అందిస్తుందన్నారు. అవసరమైన రైతులు ఆయా గ్రామాల ఏఈవోల వద్ద టోకెన్ తీసుకుని సొసైటీల్లో తీసుకునాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

భీమ్‌గల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఎలక్ట్రీషియన్, వెల్డర్, ఫిట్టర్ ట్రేడ్‌లలో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. 8, 10వ తరగతిలో ఉత్తీర్ణులై, పద్నాలుగు సంవత్సరాలు పైబడినవారు జూన్ 10లోపు https://iti.telangana.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

నేడు బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం

వేల్పూర్: మండలంలోని రెండవ క్లస్టర్ గ్రామాల బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం లక్కోర వద్ద ఏఎస్‌జీ ఫంక్షన్‌హాలులో శుక్రవారం నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ నాయకులు మిట్టపల్లి మహిపాల్, రేగుల్ల రాములు, జైడి నాగధర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ సమ్మేళనానికి మంత్రి ప్రశాంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.

నేటి నుంచి సానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్

ఆర్మూర్‌టౌన్: సీడీఎంఏ ఆదేశాల మేరకు పట్టణంలో నేటి నుంచి సానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌చౌహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19 నుంచి 27వరకు సానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

శరవేగంగా రోడ్డు విస్తరణ పనులు



జాన్కంపేట్ సమీపంలో నిర్మిస్తున్న కల్వర్టు

వేల్పూర్: మండలంలోని జాన్కంపేట్, సాహెబ్‌పేట్ గ్రామాల మీదుగా వేల్పూర్ వరకు చేపట్టిన రహదారుల విస్తరణ పనులు చురుకుగా సాగుతున్నాయి. 44 నంబరు జాతీయ రహదారి నుంచి బ్రాహ్మణపల్లి, తొర్లికొండ, జాన్కంపేట్,సాహేబ్ మీదుగా వేల్పూర్ వరకు రహదారి విస్తరణకు రూ. 21 కోట్లు, 63నంబరు జాతీయ రహదారి నుంచి కుకునూర్, కోమన్‌పల్లి, వెంకటాపూర్ మీదుగా వేల్పూర్ వరకు రోడ్డు విస్తరణ పనులకు రూ. 15 కోట్లు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మంజూరు చేయించారు. దీంతో పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే బ్రాహ్మణపల్లి, తొర్లికొండ గ్రామాల పరిధిలో పనులు పూర్తయ్యాయి. వేల్పూర్ నుంచి జాన్కంపేట్ దారిలో కంకర వేయడం, కల్వర్టుల నిర్మాణం పనులు సాగుతున్నాయి. వర్షాకాలంలోపే పనులు పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపడుతున్నారు.


ఆధ్యాత్మికం..

చౌడేశ్వరిదేవి కల్యాణోత్సవాలు ప్రారంభం



రుద్రూర్: మండల కేంద్రంలోని రామలింగ చౌడేశ్వరిదేవి కల్యాణ మహోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది వైశాఖ మాసంలో దేవాంగ సంఘం ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవి కల్యాణోత్సవాలు నిర్వహిస్తారు. ఈక్రమంలో ప్రస్తుతం ఆలయ కమిటీ, దేవాంగ సంఘం సభ్యులు ఉత్సవ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అర్ధరాత్రి తరువాత పట్టు మహోత్సవం ఉంటుందని, శుక్రవారం తెల్లవారు జామున దేవి శోభాయాత్ర, కల్యాణోత్సవం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు వివరించారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్

స్క్రీన్-1 – కస్టడీ - 12.20, 6.30
ది కేరళ స్టోరీ (తెలుగు) - 3.30
విరూపాక్ష - 9.40

స్క్రీన్-2 – ఫస్ట్ ఎక్స్(ఇంగ్లీష్) 3డీ - 1.00, 4.00, 7.00
ఫస్ట్ ఎక్స్(ఇంగ్లీష్) 3డీ - 1.00, 7.00

స్క్రీన్-3 – అన్నీ మంచి శకునములే - 11.45, 3.00, 6.15, 9.30

స్క్రీన్-4 – బిచ్చగాడు2 - 12.15, 3.30, 6.45, 10.00

సంక్షిప్తం

ప్రభుత్వ కళాశాలలో చేరాలి



ఆర్మూర్‌టౌన్: పదోతరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరాలని కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో పట్టణంతో పాటు ఫత్తేపూర్ గ్రామంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివరాల కోసం 9866512421 సంప్రదించాలన్నారు. అధ్యాపకులు, చంద్రశేఖర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగ వస్తువులను ఆర్ఆర్ఆర్ సెంటర్‌కు అందించాలి

ఆర్మూర్‌టౌన్: ఇళ్లలో నిరుపయోగంగా ఉన్న పాత వస్తువులు, పుస్తకాలు, ప్లాస్టిక్, బట్టలు, చెప్పులు ఇలాంటి వస్తువులను ఆర్ఆర్ఆర్ సెంటర్‌కు అందించాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌చౌహన్ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం మైరి లైఫ్ మేర స్వచ్ఛ్ షేహర్ కార్యక్రమం గురించి అధికారులకు అవగాహన కల్పించారు. ఈనెల 20నుంచి జూన్ 5వరకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. డీఈ భూమేష్, సానిటరి ఎస్ఐ మహేష్, పూర్ణమౌళి,వార్డు అధికారులు, ఆర్పీలు పాల్గొన్నారు.

ముగిసిన కంటి వెలుగు శిబిరం



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ గ్రామంలో కంటి వెలుగు శిబిరం గురువారం ముగిసింది. ఈసందర్భంగా వైద్యాధికారిణి మానస మాట్లాడుతూ.. కంటి వెలుగు ద్వారా గ్రామంలో 2,097మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 200 మందికి ఆర్డర్ ద్వారా, దగ్గరి చూపులోపం ఉన్న 135 మందికి కంటి అద్దాలను అందజేశామన్నారు. అలాగే 38 మందికి మోతిబిందు ఉన్నట్లు గుర్తించి, జిల్లా కేంద్రానికి సిఫారసు చేశామన్నారురు.

రాజీపేట గ్రామంలో ప్రారంభం



వర్ని: మండలంలోని రాజీపేట గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని గురువారం బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పోచారం సురేందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.